ChimataMusic.com

# నువ్వేనా సంపంగి పువ్వున నువ్వేనా??

**చిత్రం: గుప్పెడు మనసు (1979)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: M S విశ్వనాథన్**

---

**పల్లవి:**

నువ్వేనా.. సంపంగి పువ్వున నువ్వేనా??

నువ్వేనా.. సంపంగి పువ్వున నువ్వేనా??

జాబిలి నవ్వున నువ్వేనా..

గోదారి పొంగున నువ్వేనా??

నువ్వేనా??

నువ్వేనా.. సంపంగి పువ్వున నువ్వేనా??

జాబిలి నవ్వున నువ్వేనా..

గోదారి పొంగున నువ్వేనా??

నువ్వేనా??

**చరణం 1:**

ఆ ఆ ఆ..

నిన్నేనా.. అది నేనేనా.. కలగన్నానా కనుగొన్నానా??

నిన్నేనా.. అది నేనేనా.. కలగన్నానా కనుగొన్నానా??

అల్లిబిల్లి పదమల్లేనా.. అది అందాల పందిరి వేసేనా..

అల్లిబిల్లి పదమల్లేనా.. అది అందాల పందిరి వేసేనా!!

నువ్వేనా.. సంపంగి పువ్వున నువ్వేనా??

జాబిలి నవ్వున నువ్వేనా..

గోదారి పొంగున నువ్వేనా??

నువ్వేనా??

**చరణం 2:**

ఆ ఆ ఆ..

కళ్ళేనా..

కళ్ళేనా.. హరివిల్లేనా.. అది చూపేనా విరి తూపేనా??

కళ్ళేనా.. హరివిల్లేనా.. అది చూపేనా విరి తూపేనా??

తుళ్ళి తుళ్ళి పడు వయసేనా.. నను తొందర వందర చేసేనా??

తుళ్ళి తుళ్ళి పడు వయసేనా.. నను తొందర వందర చేసేనా!!

నువ్వేనా.. సంపంగి పువ్వున నువ్వేనా??

జాబిలి నవ్వున నువ్వేనా..

గోదారి పొంగున నువ్వేనా??

నువ్వేనా??

**చరణం 3:**

ఆ ఆ ఆ..

నువ్వైనా.. నీ నీడైనా.. ఏనాడైనా.. నా తోడవునా??

నువ్వైనా.. నీ నీడైనా.. ఏనాడైనా నా తోడవునా??

మళ్ళి మళ్ళి కల వచ్చేనా.. ఇలా మల్లెల మాపై విచ్చేనా..

**మళ్ళీ మళ్ళీ కల వచ్చేనా.. ఇలా మల్లెల మాపై విచ్చేనా!!**

**నువ్వేనా.. సంపంగి పువ్వున నువ్వేనా??**

**జాబిలి నవ్వున నువ్వేనా..**

**గోదారి పొంగున నువ్వేనా??**

**నువ్వేనా??**

**నువ్వేనా.. సంపంగి పువ్వున నువ్వేనా??**